Sakshi 27/04/15





నాగోల్ మెట్టుగూడ మధ్యలో పరుగులు పెడుతున్న మెట్రో రైళ్లను పరిశీలిస్తున్న ఎన్వీఎస్ రెడ్డి

# మెట్రో..రయ్..రయ్..

సాక్షి,సిటీబ్యూరో:

ఉప్పల్ మెట్రో డిపోలోని 8 మెట్రో రైళ్లు ఆదివారం నాగోల్-మెట్టుగూడా రూట్లో ఒకదానివెంట మరొకటి పరుగులు తీశాయి. ఈరైళ్లకు వేగం,బ్రేకులు, సిగ్నలింగ్, టెలీకమ్యూనికేషన్ వంటి 18 రకాల సాంకేతిక పరీక్షలను విజయవంతంగా నిర్వహిస్తున్న విషయం విధితమే. మెట్రో రైళ్ల పరుగులు,ఈ మార్గంలోని ఏడు మెట్రో స్టేషన్లను హెచ్ఎంఆర్ ఎండీ ఎన్వీఎస్‌రెడ్డి పరిశీలించారు. నాగోల్-మెట్టుగూడా మెట్రో మార్గంలో ప్రధాన రహదారులపై జంక్షన్లు, పాదచారుల దారులు, ల్యాండ్‌స్కేప్ గార్డెనింగ్, ఫుట్‌పాత్‌ల అభివృద్ధి పనులను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు. కాగా ఈ రూట్లో మెట్రో పనులు దాదాపు పూర్తయ్యాయి. స్టేషన్లలో ఆధునిక హంగులు కల్పించే పనులు తుదిదశకు చేరుకున్నట్లు హెచ్ఎంఆర్ వర్గాలు తెలిపాయి. త్వరలో మియాపూర్-ఎస్.ఆర్‌నగర్ రూట్లోనూ మెట్రో రైళ్లకు ప్రయోగ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిసింది.